వేశ్య—చేయఁదగినది-మిగులఁదగినది.

ఉజ్జ—నేను చేయఁజాలుదునేని!

వేశ్య—అందునకు సందేహము లేదు.

అజ్జ—అయిన నవశ్యము చేయుదు నానతిమ్ము.

వేశ్య—రాజకుమారా! ఇంక చుట్టుమాటలేల. నేను దేవవేశ్యను. అప్సరసలైనా చే మెప్పువడిన వారి యోగ్యలను. నేనెవరికి ప్రీతిల్లవలయునో నీ వీదేవపురికి వచ్చినది మొదలు నీపై నాకు వ్యామోహము. నీ చింత నామనసునఁ బాయదయ్యె. ఎన్నిదినములకు ముందో నేఁడవేక్షించు భంగి నీ కూర్మి సుఖము నపేక్షింపవలసియుండెను. నా సురూపప్రభావమును నమ్మి మహానువిశ్వాసమున మోసపడితిని—"నేను కడురూపవతినే అజ్జుఁడు లోకమానవమాత్రుఁడే- ఆస్పదమిచ్చి ప్రీతిమాపినఁ గైకొనకుండుఁడు. నన్ను తానే యర్థింపకుండఁడు" అని నమ్మియుంటిని. సూక్ష్మభంగి నామనస్సు నీకెంత ప్రకటించినను నీవు దాని గ్రహింపకుంటివి. నేనే వేఁడుకొనినఁ గడుపలుచఁదనమునకు మూలమగు ననుశంకచే నీవలన నిం మీఱగాకుంటిని. ఇంక నెన్నినాళ్లో కలుగదా, యనాహ్య వాసకాలమంతయు నిందఁ యుండఁగలవు కదా యోరుతుర మేలయని దావాగ్నిపోలె నామనసుఁ గరఁగించుచుండు నీపైబాళినంతయుఁ గ్లేష్ణరూపంబున నట్లె గ్రమింగుచువచ్చితిని. రేపు మీవారలయెడకు నీవుపోయెదవని విన్నంతనె తెలిసితిని. పెన్నినగోలుపోవనున్న దీపవలె సొలసితిని. మాగనిశాతసాయకంబుల నెంతయు నలసితిని. నినుఁ గలసితిననుటకును లేక పొలసితినను టున్న నీచేతనున్నది. నన్నొట్టువడఁజేసితివి. నీ మోహవాగురిన్నను వేసితివి. కడకియెడకు నన్ను రాఁదీసితివి. మనోరమణా! వేమాటలేల నీయనంగ సౌఖ్యము నభిలషించిన నన్నాదరించి, దయాంసమును గురియించి, యింపుసొంపు వెలయించి, నను జయించిన భంగి నీ క్రూరమాయని నోడించి రక్షింపవలయునని విన్నవించుదానను. మోహమువేంచుదానను. అత్యర్థము ప్రార్థించుదానను.

( అనుబంధము 2 )

ఉజ్జ—అమ్మా! ఎంతమాటాడితివి! ఉట్టిపాటున ఉట్టిజెట్టిదంపు గట్టిడిపలుకులు పలికితివి! నిన్నింతదూరము మాటలాడినిచ్చినది నాయిచ్చ పాటుగానియిచ్చ పాటుగాదు. ఇట్లు నీవు వాకొనఁదగునా? ఇట్టి దుర్మోహము మేకొనదగునా? ఇట్టి దుర్మతము నూఁకొనఁదగునా? ఇట్టిదుష్కార్యము మైకొనఁదగునా? ఇట్టిమాడలాడుటకా నీవింతదూరము వచ్చినది.

( అనుబంధము 3 )

వేశ్య—ప్రాణవల్లభా! తొలుత నెట్టికార్యమునైనఁ జేసెదనని వచనమిచ్చి యింతలోఁ దిరుగుట సత్యవ్రతుండును-ధర్మవిందుఁడును నగు నీకర్హమగునా?

( కాగితము లేఖినియు నిత్తురు. )

హాలా — (వ్రాయును) "నీయాజ్ఞగైకొని మా తమ్మునకు ధర్మరాజాదుల వెలిబడి ఒకొని వారొక్కరొక్క వేషము ధరియించిరని" (వణికించును)

శకుని — అయ్యో ! (తీసుకొని) ముందైనను వ్రాయుము.

హాలా — "విరాటుకడబోయి ధర్మరాజు భ"-గాను

శకుని — ముక్కలి వణకుచో కలము పడిచి మిగిలినదాంతయు వ్రాయుము.

హాలా — "భీముడు వ-గాను, అర్జునుడు న-గాను. నకులుడు తు-గాను, సహదేవుడు గ-గాను, ద్రౌపది స-గాను, ఉండునట్లు నిర్దేశించుకొనియున్నారు. నన్ను దుర్గాదేవి శాసించెను. మూర్ఛిల్లితిని. లేచినవెంటనే మూకత్వము గలిగినది.

కర్ణ — ( చేతదీసుకొనిపూర్తిగా చదివి ) "భు గానువ గానుస గాను తు గాను గాను సగాను " ఆహా! ఎంతతెలిసెను? మొదటమనకు దెలిసినంతకంటె నేమియు నెక్కువకానండదెలిసిపోయెను. శకునీ! ఇంక జాలించుము. ఈభుగానుస గాను నీవెక్కడవెదకుదువు? రాజేంద్రా! ఆపాండవులకై యింతమనక్లేశమేల? వారిజ్ఞానవిధని సౌఖ్యముగ నన్వహింపవే. పిదపవారు గలరు నాకోదండముగలదు.

## ( అనుబంధము 13 )

శకుని — కర్ణా ! నీమతమెంత ధీరమతమైయుననను, అవివేకమతేను. కోటలు వెలికిని నేనుగ్గడము లేక నిరపాయముగ మనగలకాలసన్నుల బోలుపోని పెంచి వానికోటలతో సామునేసెదనందు తేదీనివలన నేంతమనకుదెలిసెను. వారందఱు నొక్కచో యున్నారని తెలియలేదా ? ఇదిచాలదా ? లేకున్న నొక్కరొక్కరొక్కరొక్కవైపున వెదకవలసి వచ్చునుగదా?

## ( అనుబంధము 14 )

హాలాయుధా! వారుపోయినపురినీవుచూపింపగలవా! చూచియున్నావా?

హాలా — (లేదనిసైగ)

శకుని — సుయోధనా! యోచింపనేల? ఒక్కటేయూర నొక్కసమయమున నొకతరుణియు నేవురు పురుషులును ప్రచ్ఛన్నమునవచ్చి యుండగలయూరి నరయుదుంపుము. ఒక్కక్షణమున జిక్కగలరు.

## ( అనుబంధము 15 )

దుర్యో — చారులారా ! సంగతులన్నియు దెలిసెగా! మీరీక్షణమున వెడలి కార్యసాధనము గావింపవలయు.

కీచక—కోమ్మా! ఈచీకటింట నీకేమిర్గోరిక, యేమానందము? కొంచెము వెలుతురు తెత్తునా? వెలుతురునైన నీమనోహరాంగసౌందర్యమింకను రమణీయముగ నుండునే?

భీమ—అయ్యో! వలదు. నాయంగసౌందర్యము నీవు వెలుతురునఁజూచిన భీతి జనించెదు.

కీచక—నీకా! భీతియా! అయ్యో! నీదాసుఁడనై చెప్పినకార్యము శిరసావహించి చేయుచు నామరణము నిరుబాయుచుండువాఁడనే. అటు బాసచేయువాని గురించి నీకేలభీతి?

భీమ—అయిన, నామరణము ననుబాయవా?

కీచక—సంశయించెదవా? కావలయునన్న నామననైనఁజూతుము. నే నంగీకరింపనని నీవుమాత్రము నుము. నీయెదుటనే మృతిఁజెందెదను.

భీమ—మృతికోఁ అకంతయేల? మృతియె రావలయునన్న నే నంగీకరించిన మృతిగలుగదా?

కీచక—తరుణీజనవతంసమా! నీమాట నాకభేద్యముగానున్నది. సిగ్గరివై యేమేమో మాటలాడుచున్నావని తోఁచుచున్నది. సిగ్గువదలుము. నిక్కము నే నీవాఁడంగా కన్యులకుఁ జిక్కను. నీవు నావండనున్నఁజాలు. స్వర్గమున నుర్వశీసంభోగమునైన సరకుకొనను.

భీమ—స్వర్గమునన్న నుర్వశిని జూడవలయునని నీకంతఫలాపమా?

కీచక—తరుణీ! ఆయుర్వశి నీ కాలిగోరిమైన సాటియగునా?

భీమ—ఏల! నీకాయుర్వశియే సిద్ధించుఁగాని లెమ్ము. పిలుతునా యూర్వశిని?

కీచక—అయ్యో! దేవీ! నీకంతకోపమా? లోకమున నందఱు నుర్వశి కడుముద్దులాడియని పలుకుచుండఁ బ్రస్తాపవశమున దానిపేరెత్తితినంతయే అంతయనూయయా? కైకొనుము ఫలాహారముల వీని రుచియయినఁజూతుము.

భీమ—( తినఁబోదగును. )

కీచక—తరుణీ! నన్ను నేన ప్రశంసించుకొననేరను. నన్నుగాంచిన తరుణులందఱు నాయట్టి పురుషుఁడు లేఁడని యగ్గింతురు. అట్టివాఁడ నీకు దాసుఁడనైతి. నీభాగ్య మెట్టిదోకదా!

భీమ—ఇంక నన్ను నేన ప్రశంసించుకొనవలయునా? ఈ భూమండలమున నాయట్టి సతిని నీవ కాకింకెవ్వరునుఁజూచియుండరు. అట్టి నాసరసనే తెంచి తుదగాంచఁ గఁటివి. నీప్రాప్తమెట్టిదోకదా?

4. పురుష—నేను నకులుఁడను. నకులమనఁగా ముంగిస-ఇదిగో నాయనుఁగ తమ్ముని సహదేవునిఁ జూడుము. (ఒక పెద్దవానిఁ జూపి నవ్వును.)

5. పురుష—నేను సహదేవుఁడను. ఈమె మాతల్లి మాద్రి కాఁబోలు? పాండురాజ శవమును దహించినవెంటనే త్రాళ్ళుఁదెంచుకొని పాఱుతెంచిన మగఁడులేని ముత్తైదువ యీవిడయే సుమా?

విధవ—నేను విధవను. నన్నుమాని దేశముపైఁ బోయియున్నపుత్రు నన్వేషించుచుఁ గుంతలపురికివచ్చి యశక్తనైపడితిని. మీరు ధర్మగుణముచే నాకెంత పరిచర్యసేయుచుండిరి. రాజా! నీచారులు నాకేవురుపతులఁ గల్పించిరి. నేను ద్రౌపదినఁట! అయ్యో! ఆమెకెంత యవస్థవచ్చెను. నీడలేక కొడుకును బోవగొట్టుకొని విలపించుచున్న బ్రాహ్మణ విధవయాయెఁగా?

దుర్యో—ఇది కడుచిత్రముగానున్నది.

చార—దేవా! వీరేపాండవులు. వారు తమసమయభంగము కాకుండుటకై యెట్టి బండతనమైనఁ బైవేసుకొనఁగలరు.

అందఱు—కాదయ్యా! కాదయ్యా!

దుర్యో—కాకున్న నేమినష్టము. నెల రెండునెలలు మిమ్ము నిర్బంధముననుంచెదను. పాండవులు వచ్చినవెనుక విడిపించెదను. రాకుండిరా! మిమ్మునే మరల నరణ్యమునకుఁబంపెదను.

అందఱు—అయ్యో! అయ్యో!

శకుని—సుయోధనా! నాకొకటి తోఁచుచున్నది. ఇదివరకు విస్మృతుఁడైయుండిన హలాయుధాసురుఁడు నేఁడు కనువిచ్చియున్నాఁడని వింటిని. వానిఁబిలపించిన వాఁడు చెప్పఁగలఁడు.

దుర్యో—సేవకా! హలాయుధాసురుని దోడ్తెమ్ము. మాతులా! వీరేపాండవులుగా నుండనోపుదురని తోఁచెడు. విరాట-కుంతలపురములందప్ప నింకెక్కడను వారుండఁజాలరుగదా? విరాటపురి నిద్దఱు స్త్రీలుండుట నందు వారులేరు. అదియుఁగాక యాపురంబునఁ గీచకుఁడను పటుబలాఢ్యుఁడు విరాటుని మఱఁదియున్నాఁడు. అట్టియెడ వారు పోవరు.

చార—దేవా! ఒకవిన్నపము. దేవర కీచకుఁడన్న జ్ఞప్తిగలిగె. వాఁడొక సైరంధ్రిపై దుర్మోహముఁగలిగి తత్పతులగు గంధర్వులచే నొక నిశీథమునఁ దన నాట్య[illegible]లో వధింపబడెనని మేము విరాటపురి విడిచిన పిదపఁ దెలిసెను.

అర్జు — తనయా! ఇది యా కురురాజా దుర్యోధనము. పొమ్ము నీవు వీటికి. ఆసైన్యము నుఱుమాడుము.

బృహ — (సేవకునితో నిష్క్రమించును.)

ఉత్తరు — (స్వగతము) ఏమి చోద్యము! ఇతఁడర్జునుఁడా? ఈబ్రాహ్మణుఁడభిమన్యుఁడా? ఆహా! ఇతనితో నే నేమేమో మాటలాడితినే — (ప్రదక్షిణ నమస్కృతి చేయును.)

అర్జు — (ఉత్తరుని లేవనెత్తి) కుమారా! నేనర్జునుఁడఁగాను

ఉత్తరు — విజయా! నేఁడెట్టి సుదినము.

(అనుబంధము 44)

మహాత్మా! చిరకాలమునుండి నాకొక్క యభిలాషయుకలదు. నీపది పేరులు నీకెట్లుగలిగినవి?

అర్జు — కుమారా! తరువాత చెప్పెదను. శత్రువులు మేము తొలుత లేవనంతఁ జేసికదా నా పేరుఁ జెప్పకొందును. సాంకేతికమ్ము లెమ్ము.

ఉత్తరు — (కౌగిలఁబడఁ గూర్చుండును.)

అర్జు — (శంఖధ్వని చేయును.)

ఉత్తరు — హా! (యని మూర్ఛిల్లును.)

అర్జు — (ఉత్తరుని లేవనెత్తి) కుమారా? శంఖారావమెప్పుడును వినవా?

ఉత్తరు — ఇదేమి-శంఖము-పిడుగుపాటునఁ గలుగునులు మరోయోగదా!

అర్జు — కుమారా! ఇంకఁబోవనిమ్ము.

(నిష్క్రమింతురు.)

(వేరుక యవనిక చెట్టుఁగా.)

ప్రవేశము. భీష్మ-ద్రోణ-కృప-అశ్వత్థామ-దుర్యోధన-కర్ణ-దుశ్శాసనులు.

ద్రోణ — (భీష్మునితో నేకాంతముగా) భీష్మా! కిరీటి వచ్చెననుట సందేహమేమి? పదమూఁడు సంవత్సరములు భోజనప్రోషణ తుష్టిచే మబ్బుపట్టు మొగిలిలోనుండి వెలువడి వచ్చు మార్తాండుని చందమున, బూదియుఁ గప్పిన వెలుఁగు జాతవేదుని భంగి వెలుఁగొందుచు నకుక తేజః పుఞ్జుఁడై, యజ్ఞాళిపైవచ్చు శార్దూలము కరణిఁ గుంజరయూథములపైఁ బాఱుతెంచు సింహశాబకు కరణి వచ్చువాఁడర్జునుఁడే. వానితోఁ బోరాడు సమయముగాదు. ఊరక పనిమానిపోదము.

భీముఁడు — మహేంద్రు నర్ధాసనమున వెలసియుండినవాఁడు, అప్సరో వధూమణియగు నూర్వశితానే మోహించి పైఁబడినను వలచని జితేంద్రియుఁడు, ఈశ్వరునితోఁ బోరాడినను వెనుదీయఁడను దివ్యాస్త్రవేత్త, చండిగాండీవకోదండ పాండిత్యనిలయుఁడు. మఱి నిన్నఁ గౌరవానీకమంతయుఁ దానొక్కఁడ చెక్కాడిన కిరీటి శేఖరుఁడు. శాపమునఁ జేసితనమున బృహన్నల నామమున నిన్నాశ్రయించియుండిన సముదాత్తగుణుండగు నర్జునుఁ డితఁడే సుమా.

ఉత్తరు — నిన్న నీమహాత్మ్యము లన్నేని చెప్పవలదన్న మానితిని. నాకు జయ మొసఁగిన మహానుభావుఁడితఁడే. ఇతఁడు మాద్రేయుఁడు. తంత్రీనిర్మించిన కుమారుఁడు. ఎందును గొఱవడని రణభీషణుఁడు. భోగజితశత్రుమన్యుఁడు సుగుణమాన్యుఁడు. ప్రత్యక్షనిహన్యమానజన్యుఁడు. అభిమన్యుఁడు.

విరాట — ఆహా! ఏమి నాశ్చర్యము. ఈదినమే సుదినము. ఆహా! కంకభట్టా — కాదు ధర్మతనయా! నీకెంతయు నపరాధము గావించినాఁడ. స్వీయబలప్రోషణ నుయ్యిలుండఁగాఁ బెట్టనికోటలవలె విలసిల్లు తమ్ములచేఁ బరిరక్షింపఁబడవగుని కాకల దుర్వర్గుఁడైనఁ జన్నిటఁజూచేయ నేరఁడుగదా? అట్టి నేను నీమోమున రక్తధారగ తొలుకునట్లు చేసితినే. నన్ను బ్రాపించుము. (నమస్కరించును)

ధర్మ — విరాటరాజా! నీవే మున్నెన్నాఁడవని యింతప్రార్థింపవలెను? నీగృహవాసమున నీ వలనమంత్రియు నుండి పాలింపఁబడితిమి. వాదమునఁ గిడిగిన కోపమున నీవు శిక్షించుట నేరమా? రాజవగు నీయెదుట మారాడినందున నేనుక ధర్మమునకు వెలితియయ్యె. నాకాశిక్ష తగినదే. అదియుఁగాక, జూదమువలన నాలరాజ్యము నోడి శ్రమకు నోర్వనిపిన్నతమ్ములను, నెచ్చెలియగు నిల్లాలిని నాతోఁ గూడ నింత వందురింపఁజేసి, యట్టి దుస్థితి నుండియు, మాఁ, మాలఁ జూదమాడు నభిలాషగలనన్ను నంతగాదింక నెంత శిక్షించినను గొఱఁతయే. నీవు నాయెడ నిట్లు స్వాతంత్ర్యముఁ జూపుట నీక్షేమము వెల్లడి చేయుఁగా.

కం॥ ఏపారమ్ముఁ జేకొని ।
భూపా యీవత్సరంబు భూరికరుణచేఁ ।
గాపాడితి నన్ననఁగాఁ ।
బాపంబగుఁగాదె ధరణిపాలకచంద్రా ॥

విరాట — నాయపరాధభారమున నాకేదియుఁదోఁపదు. అభయమియ్యవలయును.
(నమస్కరించును.)

ధర్మ — రాజేంద్రా! త్రికరణశుద్ధిగా నాకుఁ గనలేదు. ఏబాసనైనఁ జేయుదును. నీవేమి చేయుమన్నఁ జేయుదుము.

భీముఁ జోక్కుఁ జూడక్కుఁ బృథివి వేఱొక్క
భూమీశుఁడసితోఁ బోరాడఁగలఁడె

పరసతీమణిభంగ పఱచినపాప
భరమున మతిఁదూలి వరశక్తి సోలి
ప్రాభవగతిమాలి పడియెఁగా కున్న
నాభీముఁడైననే మతఁకి నెనురె.

దుర్మార్గవృత్తిఁ బల్కుగ్రహా మొత్తి
ధర్మనందనురాణి తలిరాకుబోణి
నలఘువిలాసహా మాయుతనాస
నళినంతలాళిన త్యధికపాంచాలి.

నాఁడు బాధచేసినీ హీనకీచకుఁడు
నిటుకటాతలపోయఁ గారాదుగాదె
తుదకుఁ దానేమి సంతోషంబుఁ జెందె
తుదలేని దుర్బుద్ధితోఁ దానె ప్రమందె.

ఈబహుబలధుర్యుఁడీయస్త్రవీర్యుఁ
డబలాహాకధైర్యుఁ డేమానెనకట
యీకీచకునిభంగి యేయిబ్బులుండ
లోకులనాకులనా లోచింపవలెనె.

అపకీర్తియొకటి పాయనిపాపమొకటి
యుపతాపమొక్కటి యురుదుఃఖమొకటి
పరిభవమొకటి ప్రాభవహానియొకటి
చిరభీతియొకటి హెచ్చినవైరమొకటి.

ధనహానియొక్కటి తనహానియొకటి
ఘనభయంకరనరకంబెయుండొకటి
అతికామమునరావణాసురుఁడీల్లె
క్షితినిందలపోయఁ గీచకుఁడీల్తె

కాపునధరపరకాంతలమీఁది
భావమెన్నఁడుగాని వలవదఁసుండీ
ఈకీచకాధము నీక్షించుకంటెఁ
బాకారిసుతునింత పరికింపవలదె. 72.

మాయయురేయింతటి మహిమంబుభూమి
నేయెడన్నైనఁ బ్రతీక్షించినామె
బ్రహ్మవిశేషులై భాసిల్లువారు
యజ్ఞయాగానుల నడరించికాక 79.

యే.కాంతవైఁసిరి నీక్షింపలేరొ
భూకాంతులైయుద్ధ భూములఁజేరి
భీతిల్లకనిచేసి వృథ్వ్యైసిల్ల
కేతన్వసంభోగ మెలుఁగంగలేరొ. 80.

అమరనిరాహరులైతపశ్చర్య
లచితాబ్రములుచేసి యఖిలవృత్తముల
నిత్యసంగముల మానినవారైన
భృత్యోహమునఁజేసి వెలయంగఁజాలు. 81.

నేవాఁడికడగంటి నెసఁగువాల్చూపు
దీనుఁడై వేఱొక్క దిక్కులేదంచు
నడలెదనంచుదా సోహమ్మటంచు
నెడఁబాయనంచు నీవేదిక్కటంచు. 88.

నాపురూరవసుండ హాస్యధైర్యంబు
పపంకజానన కిలదాసుఁడయ్యె
నామానినీమణి యామోహనాంగి
యాముద్దులాడియా యాలరుపూబోఁడి. 92.

ఆయుర్వశీసతి యసదయైతన్నుఁ
బాయకొండిననుద్దు పల్కులుదసర

అనుబంధము.

పాలుపుగనామహా_బలసూనుడీతఁడు_విలసిల్లుభీముఁడు
వెలియజేయుము_విలోకనము ను-త్రిలోకయుఁలను
2 ఒలోజ్వలుడితముడా ॥ ॥శంకరాభరణ॥

కనుగొనుమీరలశ్వని దేవసూనులు-ఘనులగుయామళులు
తనరజేయుకు_మనాదరణము_జనాధిపనిను-వినాయెరుగరు
॥శహాన॥

తుదకామాలినియని_యొదవినపేరున-వొదవెమ్సైరంధ్రి-
యదియె ద్రౌపది-సదాశుచితకు-యుదాహరణము-
గదానరవర ॥అ॥ ॥మోహన॥

భీమ—అరుదారసీతడె_సురపతిసూనుడు.నరుడు-ఫల్గుణుండు
వరమహాజిత-సరోజహితుడు-విరోధివిసర-ధరోన్నతపలుకా
॥కేదార॥

ఉత్తరుఁడు—అభినవకాంతితో-నలరారుసీతడె-యభిమన్యు...
విభవమేమన-ప్రభాపరిమిత-విభావసుడగు-శుభావహుఁడిత—డా...
॥సావేరి॥

49. రాగము-బ్యాగు. ఏకతాళము.

సర-సీరుహదళనయనా-వర-సారసభవగిరిజా-
వర-నారదబుధజనతా-సుర-వారనిగమనుతా-
ధీరా-సారా-మిలిథీలోకాధారా ।
భంగో-జ్వలకం-ధిశయా-కమలా ।
రామా-భీమా-యిన-నేత్రాసద్వేశా ॥

మంగళము.